గోలకొండ పత్రిక

103511

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 — హైదరాబాదు—దక్కన్. — REGISTERED No. M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర ఆషాఢ బ॥ ౨ శనివారము. (౧౬ జూలై ౧౯౨౭) { సంచిక ౨౯.

ప్రభుత్వము

(సుసర్ల శ్రీరామనృసింహంగారు)

ప్రభుత్వమన నేమి? అది యెందులకేర్పడుచున్నది? దాని విధులెవ్వి? యని సిద్ధాంతములను గూర్చి వితర్కించెదము. సృష్టియొక్క ఆదియందు సకల మానవులును సమాన హక్కులు కలవారై యథేచ్ఛగా విహరించుచుండిరనుట పురాణ ప్రసిద్ధమే. పాశ్చాత్య గ్రంథములు కూడ ఆదికుటుంబములు, ఒక్క పురుషుని వలన పాలింపబడుట యెట్టిదియో యెరుగనివై స్వతంత్రముగా తమ తమ కార్యములను చక్కబెట్టుకొనుచు వచ్చినవని యుద్ఘోషించుచున్నవి. తొలుత రాజ్యాధికారము గాని రాజుగాని, శిక్ష గాని శిక్షితుడు గాని ప్రపంచమునందు లేవు. సకల మానవులు ధర్మ వర్తనులై ఒకరి నొకరు రక్షించుకొనుచుండెడివారు. ప్రజలు రాజ్యచక్ర నిర్మాణము యొక్క ఆగత్యమే లేక అది సామాజ సాంకేతిక సిద్ధాంతానుసారముగా కొన్ని నియమముల నేర్పరచుకొని నియమబద్ధులై యుండెడివారు. కాలచక్రము తిరిగిన కొలది నియమములనుల్లంఘించుట ప్రారంభమయ్యెను. నియమములను పాటింపని వారిని శిక్షించి బద్ధులుగ చేయుటకు క్రమేణ సంఘముల బలము క్షీణింప జొచ్చెను. అందుచే రాజేర్పడుటకు కారణమయ్యెను. ప్రభుత్వాధికారము తొలుత కుటుంబ శిక్షణతో ఆరంభించెను. రాజ్యాధికారము స్వతస్సిద్ధముగ ఆవిర్భవించెననుటకన్న ప్రభుత్వస్థాపన అయత్న కృతమైనది కాదనియు, ప్రజల యెన్నికవలననే యులవడెననియు, రాజ్యాంగనిర్మాణము యొక్క యభివృద్ధియందు పురుష ప్రయత్నము నిష్టము చాల వఱకు సాధన భూతములయ్యెననియు నిర్ధారణ చేయవచ్చును.

ఉత్పత్తియందు సహజమైన యేలుబడి పురుషులతోను కుటుంబములతోను యేక కాలమందు ఆవిర్భవించెను. మానవుడు రాజకీయ మృగమని సుప్రసిద్ధ నీతి శాస్త్ర కోవిదుడు అరిస్టాటిల్ వాకొనుటలో నిజము ప్రకటన చేసెనని ఉడ్రోవిల్సన్ (పూర్వపు అమెరికా అధ్యక్షుని) అభిప్రాయము. రాజ్యచక్రము తనయొక్క పటిమ నిమిత్తమై అధికారమును, నిర్బంధనా శక్తిని ఆశ్రయించి యుండును. అధికారమే లేని చో ప్రభుత్వమే శూన్యము. ప్రభుత్వమను పదములోనే ఒకరు ఆజ్ఞాపించుట పెక్కుఱు ఆ యాజ్ఞలను వశంవదులై సంచరించుటయును యిమిడియున్నది. ప్రభుత్వాజ్ఞలను తిరస్కరించి నడచిన వారిని మార్గమున బెట్టుటకు గల సాధనాంతరము నిర్బంధనా శక్తి దక్క వేరొండులేదు. సకల రాజ్యాంగముల యందును పాలకులు పాలితులు యను రెండు వర్గములు కలవు. నిర్బంధనా శక్తి కేవలము సైనిక నికాయములపై ననే ఆధారపడి యుండలేదు. అది చాలవరకు ప్రచ్ఛన్నము మరియు నైతికము. ప్రభుత్వము న్యాయ పంథలో నున్నపుడు ప్రజలలో విఘ్నములు లేచినా వానిని నిర్బంధనా శక్తితో యణచగలదు. ప్రభుత్వము యొక్క తత్వమును పరిశీలించి చూడగా నెలకొల్పబడిన నిర్బంధనా శక్తి పుంజము (Organised force) గా గానవచ్చుచున్నది. నిర్బంధనా శక్తిని సంస్థాపించుట యందలి ముఖ్యోద్దేశ్యము. పాలనా సౌకర్యములలనము నిమిత్తము రాజరికమును పెంపొందజేయుటయే.

ప్రపంచములో ప్రభుత్వములు రెండు విధములుగా నున్నవి ౧ సార్వభౌమికము ౨ ప్రజాస్వామికము ప్రజాస్వామికమనగా రాజు లేకుండ ప్రజల యెన్నిక వలన ప్రజాశాసన సభనుండి గణింపబడిన అధ్యక్షునిచే గల రాజ్యము. ఇందు అధ్యక్షుడగువాడు దేశములో యెక్కువ పలుకుబడి విశ్వాసము సంపాదించిన సామాన్యజనుడు కావచ్చును. అధ్యక్షునకు నియమిత సంవత్సరములు పరిపాలనా గడువుండును. ఇంగ్లండు, జపాను, ఇటలీ, స్పెయిను, బెల్జియం, ఆఫ్ఘనిస్థాను, నేపాళము మున్నగు దేశములు సార్వభౌమికములు. ఫ్రాన్సు, అమెరికా, చీనా, జర్మని (యిప్పుడు) మొదలగునవి ప్రజాస్వామికములు. ప్రజాస్వామికములు దేశము యొక్క మహాజనుల యిష్టానుసార పరిపాలనా సంస్థలు. సార్వభౌమికములైనను సంపూర్ణ ప్రజాప్రాతినిధ్యము కలిగిన శాసనసభలచే ప్రజాభిప్రాయానుగుణ్యముగనే అచంచల రాజభక్తిని ప్రకటించుచు నడుపబడుచున్న దొరతనములు. సార్వభౌముని ఆజ్ఞను ప్రజలు శిరసావహించుచు వర్తింతురు. ప్రజాభిమతము ప్రమాణ ఆచరణీయ విధానముగ రాజు గణించును. ఇంగ్లండు యొక్క రాజ్యాంగ విధానము లోకములో సుప్రసిద్ధమైనది. రాజు అమిత రాజభక్తితో పూజింపబడును. అయినను ప్రజలే నిజమైన పరిపాలనా వ్యవహారములను చక్కబెట్టుకొనువారు. వారి శాసన సభ (పార్లమెంటు) లో పూర్తియైన ప్రజాప్రాతినిధ్యము కలదు. రాజ్య చక్రము త్రిప్పుమంత్రులు పన్నెండుగురిలో విశేషమంది ప్రజాప్రతినిధులే. అతి పేద కుటుంబములో జనించిన రామ్సేమాక్డొనాల్డు గారు బ్రిటిషు సామ్రాజ్య చక్రమును త్రిప్పుటకై శ్రీ శ్రీ శ్రీ జార్జి సార్వభౌమునిచే ప్రధానమంత్రిగా నియమింపబడెను సుడీ! ఇక్కాలమున రాజ్యాంగములన్నియు ప్రజలయొక్క అంగీకారముపై ఆధారపడియున్నవి. అధిక సంఖ్యాకులగు ప్రజలయొక్క ఆమోదముపై ఆధునిక ప్రభుత్వములు (Rule by Majarities) నడచుచున్నవి ప్రజలయొక్క ప్రాణమాన ధనముల రక్షణకొరకై ప్రభుత్వమావశ్యకమగుచున్నది. అందులకై ప్రజలు దొరతనము నిలచుటను వర్తిచ్చుచు రాజభక్తియుక్తులై దేశసేవ చేయుచుండవలెను. ప్రభువు తానే మహత్తర ప్రజారక్షణకొరకే అగ్రహింపబడి మనిష్కించుచున్నాడో అట్టి మహత్తర కార్యనిర్వాహణమునకై ప్రజాభిప్రాయమును గణించి గ్రహింపవలయును ప్రజలను పరిపాలనలో హక్కులు కల్పించి ప్రజాసాయమునకై ప్రకాశించవలయును. ఇది బ్రిటీషు సామ్రాజ్య చక్రవర్తి నిర్వహించుచున్న ఔదార్య విధానము



హాస్యలత

ఒక రసాయన శాస్త్రజ్ఞుడు ప్రయోగమును చేయుచున్న సమయమున సేవకుడు వచ్చి "అయ్యా! మీరు కొనియున్నవి తేనెను జేసి తీసుకొనిరమ్మనా" అని యడిగెను. శాస్త్రజ్ఞుడు పరధ్యానముతో "పావుసేరు సీసాలో నాలుగు తులముల గంధకామ్లమును గలుపుము" అని పలికెను. సేవకుడు వెడలిపోయి మరల కొంత సేపటికి వచ్చి "అయ్యా! మీ ప్రాంతమున్న తేయాకు పొట్లములన్నియు కలిపి వచ్చితి. [illegible]" అని పలికెను.

ఒక బుద్ధిమంతుడు తాను వార్తా పత్రికలో ఒక యువతి తన భర్తను విడచి మరొకనితో లేచిపోయిన సంగతి చదివి చెప్పి "స్త్రీలు పర్దాలో నుండక పోవుటవలననే కదా యిట్టి పనులు జరుగుచున్నవి" అని పలికెను.

పర్దాలోపల జరుగు విశేషములు వార్తా పత్రికలలో బడుటకు వీలు లేదుగదా!

యజమానురాలు—(క్రొత్తగా నుంచుకొనిన దాసితో) నేనెక్కువగా మాటలాడు దానను కాను. నేను నా చెయ్యితో నిట్టుల సంజ్ఞజేసితినేని 'రమ్మని' యర్థము.

దాసి—అమ్మా! నేను కూడ నెక్కువగా మాటలాడు దానను కాను. నేను నా విధమున తల నడ్డముగా గదల్చితినేని 'రానని' యర్థము.

బ్యారిస్టరు—(క్లయింటుతో) నీవు నీ భార్యయెడల నెక్కువ కాఠిన్యము జూపలేదుగదా.

వాది—అయ్యా! ఒకసారి మాత్రము నెల దినముల వరకు ఆసుపత్రిలో పడియుండెను.

ఒక యూనానీ వైద్యుడు తన ఔషధముల నెవ్వరును గొనకపోవుటచే నగరము వెలుపలికి పోవుచుండెను.

ఒక లోకోపకారి [illegible] "అయ్యా! నాకు వార్ధకము వచ్చిన సమయమున [illegible]" యని చింతిల్లెను.

ఫ్రాన్సుదేశమున నొక కవి రాజసభలో వెలయాలు నెక్కువ సన్మానమును బడయుట జూచి తానొక స్త్రీగా పుట్టకపోయితిగదా యని చింతిల్లెనట.

ఇప్పుడు మన దేశములోని స్త్రీలు తాము పురుషులుగా పుట్టకపోయితిమి గదా యని దుఃఖించుచున్నారు.

ఉపాధ్యాయుడు పిల్లినిగూర్చిన పాఠమును బాలురకు జెప్పుచుండెను. పిల్లి చీకటియందు చూడగలదని యాతడు జెప్పెను. తరువాత ప్రశ్నలడుగు సమయమున "నేను జేయజాలని పని పిల్లియేమి జేయగలదు" అని బాలురనడిగెను.

ఒక చిన్న బాలుడు లేచి "పంతులుగారూ! తోకయూపగలదు" అని పలికెను.


ఉపాధ్యాయుడు—నేనడుగు ప్రశ్న నీకు తెలియుటలేదా!

విద్యార్థి—ప్రశ్న బాగుగానే తెలియుచున్నది ప్రత్యుత్తరమే తెలియుటలేదు.

ఒక బాంధవుడు తాను మద్రాసులో బి. ఏ. చదివినవారి కొందరితో యొకచోట బి. ఏ. సర్టిఫికేట్లను బట్టుకొని జనులకు జూపుచు, భిక్ష మెత్తుకొనుచుండగా జూచితినని యొకరితో బలికెను.

బి. ఏ. చదివిన వారికి తప్ప యితరులకు భిక్షము పెట్టమని, మనవారికి కట్టుకొన్నచో, మన దేశము త్వరలో బాగుపడి యుండునుగదా!

(శ. నా.



కథా కల్పనము

యౌవన భ్రాంతి

(కటుంగూరి నారసింహారెడ్డి గారు)

౧

ప్రతిదినము సుదర్శనుడు బోర్డింగునుండి కాలేజికి పోవునపుడు, రావుబహదూరు గారి యింటిముందర నుండి పోవలసియుండును. వీరియింటి చెంతకు వచ్చినంతనే సుదర్శనుని మోము సంతోషముతో వికసించును. హృదయము వేగముగా కొట్టుకొనుచుండును. అప్రయత్నముగా యాతని దృష్టి మిద్దెపైభాగమునకు మరలును. అచట గవాక్షము చెంత కుర్చీపైగూర్చొని పాఠములను చదువుకొనుచుండు నళిని సుదర్శనుని జూచినంతనే, లజ్జావనతవదనయై తలవంచుకొనును. సుదర్శనుడు దీర్ఘనిశ్వాసము విడిచి కాలేజికి వెడలి పోవును.

మరల కాలేజి విడిచినంతనే సుదర్శనుడు మిత్రులతో గలసి, వేరొక మార్గమున బోర్డింగునకు పోవదలచును, కాని వీధులన్నియు దిరిగి యేవిధముగానో తుదకు రావుబహదూరుగారి యింటిచెంతకే వచ్చును ఈసారి యాతని దృష్టి మిద్దెపైకి మరల్పక, యింటిప్రక్కనున్న తోటవైపు మరలును. అచ్చట రావుబహదూరుగారొక కుర్చీపైన కూర్చొనియుండును. ఇద్దరు బాలికలు చెట్లకు నీరుపోయుచుందురు. ఇందు జూడవలసిన విచిత్రమేమియు లేదు. కాని సుదర్శనుడు మాత్రమావంకనే తదేక దృష్టితో జూచుచు బోవుచుండును.

౨

రావుబహదూరు ముత్యాలరావు హైకోర్టు న్యాయాధిపతులు. ఈయన విశ్వబ్రాహ్మణజాతికి చెందినవాడని కొందరు దలంచుచుండిరి కాని యిప్పుడిట్టి గొప్పయుద్యోగము నందుండుటచే నెవ్వరును పైకి బలుకకుండిరి. అయినను యుత్తమ హిందూకుటుంబము లీతని దరికి రానివ్వకుండుటచే నీయన బ్రహ్మసమాజమున జేరెను. ఆ సమాజమునుండియే యొక విద్యావంతురాలగు యువతిని పెండ్లియాడెను. ఈమెవలన నీతనికి ముగ్గురు పుత్రికలు గలిగిరి. మూడవ పుత్రిక జన్మించిన పిమ్మట తల్లి వ్యాధిగ్రస్తురాలై అకాల మరణము నొందెను. పెద్ద బిడ్డ తార యొక డాక్టరును వివాహమాడెను. రెండవయామె నళిని యింకను చదువుకొనుచుండెను. సుశీల యింక బాలిక

సుదర్శనుని కాలేజిలో వార్షికోత్సవ సమయమున జరుగు ఆటలు, వ్యాయామములు ప్రారంభమయ్యెను. కడపటి దినమున, ఆటలలో గెలచినవారికి బహుమానములను బంచియిచ్చుటకు, రావుబహదూరుగారాహ్వానింపబడిరి. వీరు తమ బిడ్డల సహితముగా, ఆటలు జరుగు చోటికి విచ్చేసిరి. సుదర్శనుడు వ్యాయామములలోను, ఆటలలోను, యందరికంటె నెక్కువ పాండిత్యమును జూపి, మొదటవచ్చినవారి స్తుతికి బాత్రుడగుటయేగాక, వెండి, బంగారు పతకములనుగూడ బొందెను సుదర్శనుని సంతోషమునకు మేరయే లేదు, కాని యీ సంతోషము పతకములు బొందుటవలన గలుగలేదు నళినియే యాతనికిచ్చి తన హస్తములను [illegible] యుంచుటచేతనే గల్గెను.

౩

ఆనాడు యెప్పటివలె సుదర్శనుడు, రావుబహదూరుగారి యింటముందరనుండి బోవుచుండగా యొకసేవకుడు వచ్చి రావుబహదూరుగారు పిలుచుచున్నారని చెప్పి యాతనిని లోపలికి దీసుకొని పోయెను. రావుబహదూరుగారొక కుర్చీపైన తోటలో గూర్చొని యుండిరి. నళిని సుశీలలు ప్రక్కనే నుంచుండిరి. ఆనాడంతయు సుదర్శనుడు రావుబహదూరుగారి యింటనే యుండెను. సుదర్శనునకదియే స్వర్గముగా దోచెను.

నాటినుండి సుదర్శనుడు రావుబహదూరుగారి యింటికి తరచుగా బోవుచుండెను. నాటియింట యాతడెప్పుడు తమ్ముడుగ భావింపబడుచుండెను. నళిని సుదర్శనులు "ప్రేమ"యను శబ్దమునకు వ్యాఖ్యానము వ్రాయసాగిరి

ఒకనాడు సుదర్శనుడు రావుబహదూరు గారి యింటికి బోవునప్పుడచట నెవరో క్రొత్తవారుండిరి. రావు బహదూరుగారు సుదర్శనునకు బ్యారిష్టరు చౌదరీగారితో పరిచయము గలిగించిరి. బ్యారిష్టరు చౌదరీగారు లండనులో తామున్నపుడు జరిగిన వినోదములను చెప్పుచుండిరి బాలికలు వినుచు, కిలకిల నవ్వుచుండిరి ఆనవ్వులు సుదర్శనుని హృదయమునకు శూలములై గ్రుచ్చుకొనుచుండెను. ఆనాడాతడు విషాద హృదయుడై బోర్డింగునకు వెడలి పోయెను

౪

సుదర్శనుడు పరీక్ష పూర్తియైన పిమ్మట యూరికి వెడలి పోయెను. రావు బహదూరుగారి ద్వితీయ పుత్రికయగు నళినిబాయిగారికిని, బ్యారిష్టరు చౌదరీ గారికిని వివాహము జరిగిన సంగతి యాతడు పత్రికలలో జదివెను. కొన్ని దినముల కాతని పరీక్షా ఫలితములుగూడ వెలువడెను. పరీక్షలో యాతడు కృతార్థుడు గాలేదు.

అన్ని విధముల విఫల మనోరథుడగుటచే యాతడు చదువు చాలించి యేదయిన యుద్యోగము జేయ దలంచెను. ఈస్టిండియా రైల్వే కంపెనిలో యాతడు టికటు కలెక్టరుగా నియమింపబడెను.

౫

రాత్రి గాఢాంధకారమై యుండెను. బొంబాయి మెయిలొక పెద్ద స్టేషనులో నిలబడి యుండెను. చౌదరీగారు భార్య యుక్తముగా ప్రత్యేకము తమ కొరకేర్పాటు జేయబడిన డబ్బాలో గూర్చొని తేనీరు త్రాగుచుండిరి. ఇంతలో నిద్దరు సోల్జర్లా డబ్బాలోని కెక్కిరి. వీరు త్రాగి మత్తుచే తూలుచుండిరి. "ఈ డబ్బా మాకొరకు రిజర్వు జేయబడి యున్నది" అని చౌదరీగారు యింగ్లీషులో జెప్పిన మాటలను వారు పాటించక, నళిని ప్రక్కన బోయి కూర్చుండిరి. చౌదరీగారు వారినిలాగి క్రిందికి దింపుటకు ప్రయత్నించెను. ముష్టిని కలియబడిరి. బండి గదిలెను. నళిని భయకంపితయై కేకలేసెను. ఒక టికటు ఇన్స్పెక్టరు డబ్బాలోనికి వచ్చి చౌదరీగారిని సోల్జరు చేతినుండి తప్పించెను, సోల్జర్లను కొంచము [illegible] వారు క్షమాపణచేసి యొక ప్రక్కన కూర్చుండిరి.

బండి స్టేషను [illegible] "[illegible] నీవు [illegible] డబ్బాలో గూర్చొనుము" అని టికెటు ఇన్స్పెక్టరు [illegible] ఇన్స్పెక్టరు చౌదరీగారి కోపము [illegible] "అయ్యో! [illegible]" [illegible] భార్య [illegible] ఒక [illegible] నాకు [illegible] డబ్బాలో గూర్చుండ [illegible]

నళిని కేమి విస్మయమైనదో భార్యాభర్తలు [illegible] యాశ్చర్యమగునట్లు "అయ్యో! మీరు నా భార్యను రక్షించినారు చౌదరీ గారనెను" ఇన్స్పెక్టరు [illegible] నళిని [illegible] "సుదర్శన బాబూగారా" అని నళిని గద్గద కంఠముతో పలికెను సుదర్శనుడేమియు మాటలాడక త్వరితగా నచ్చటనుండి వెడలి పోయెను. నళిని [illegible] స్థలమునందే కన్నీటితో దడిసెను

సుఖమునకై హృదయము ఒగులుచున్న యువతి ఆర్త నాదమువలె, రైలు బండియొక్క దీర్ఘమైన కేక స్టేషనునుండి కరిగెను.

భారతీయ స్త్రీ ధర్మములు

అనుముల వేంకటసుబ్రహ్మణ్య శర్మగారు

(గత సంచిక తరువాయి)

శ్లో॥ ఏవంచో పనతాం (కన్యాం) పత్నీంనావ మన్యేత్కదాచన
నతు తాంబంధకీం విద్యాన్మనుః స్వాయంభువోబ్రవీత్

ఆశ్వలాయనాదులు, రజస్వలానంతర వివాహమును గన్యకును తల్లితండ్రులను వరునకును గొలదిపాటి ప్రాయశ్చిత్తమును నరమని చెప్పుచున్నారు.

ఒకవేళ వివాహమధ్యమునందే కన్య రజస్వలయైనచో గలాపమెట్లు జరుపదగుననియూ శంకించి శుద్ధి విధానమును యాజ్ఞికులకు బోధించిన కల్పవిధులు సయితము రజస్వలా వివాహము నంగీకరించుచున్నవి.

ఈ విషయమున నిర్ణయసింధుకారుడు సయితము తన గ్రంథమునిట్లు స్పష్ట పఱిచెను.

యద్యపి వివాహస్త్వష్ట వర్షాయాః కన్యా యాశ్వస్యతే బుధైః ఇతిసంవర్తోక్తేః అతఊర్ధ్వం రజస్వలా ఇత్యాదేశ్చ దశవర్షా దూర్ధ్వం వివాహోనిషిద్ధః తథాపి బాతురభావే ద్వాదశషోడశాబ్దే గ్రాహ్యా శ్లో॥ త్రీణివర్షాణ్యృతు మతీ కాంక్షేత పితృశాసనమితి పరాశర నారదోక్తేర్బోధాయ నోక్తేశ్చ—

సంవర్త పరాశరుల యుదాహృత వచనముల వలన బాలికకు ౧౦ సంవత్సరములు మించిన పిమ్మట చేయు వివాహము నిషిద్ధమే యగుచున్నది. కాని కన్యాదాతృ భావ సమయమున మాత్రము ౧౨-౧౬ ఏండ్ల ప్రాయము గ్రహింప దగినది అని త్రీణిత్యాది బోధాయన వచనమునుదాహరించి కమలాకర భట్టు ప్రకృతము నుపసంహరించెను. కలి వర్జ్యములయందు సయితము రజస్వలానంతర వివాహము చేర్పబడలేదు. ఇట్లు బాలికకు ౯ సం॥ ౨ మాసముల వయస్సు వివాహ ప్రథమ సీమముగా నుంచబడి ౧౬ సం॥ల వయస్సు కడపటి హద్దుగా నేర్పాటు బడినది. అయినను జనన ప్రభృతి ౯సం ౨ మాసములు గాని లేదేని ౫ సంవత్సరములుగాని పూర్తిగా నిండకముందు వివాహము చేయరాదను నీక్రింది పరాశర మాధవములోని జన్మతో గర్భాధానా ద్వాపంచ మాద్వాత్సరంశుభం అను వచనమే కాక.

శ్లో॥ షడబ్ద మధ్యేనోద్వాహ్యా కన్యావర్షద్వయం యతః.
సోమోభుంక్తే తతస్తద్వద్గంధర్వశ్చ తథానలః.

అను వచనముగూడ నొకటి యున్నది. దీనచే బాలికకు ౭ సంవత్సరములు పూర్తిగా నిండకముందు వివాహము చేయుట నిషిద్ధమగుచున్నది.

మఱియు శ్లో॥ సప్త సంవత్సరాదూర్ధ్వం వివాహస్స్వ వర్ణితః. కన్యాయాశ్వస్యతే రాజన్నన్యథా ధర్మగర్హితః

అను భారత వచనమునుబట్టి యాప్రకరణమున అష్టవర్షారంభము కొద్దిగ చెప్పబడినది. ఇందు బాలికకు ౭ సంవత్సరములు పూర్తిగానించిన పిమ్మటనే వివాహము చేయవలెననియు నీలోపల చేయుట ధర్మగర్హితమనియు చెప్పబడినది. భారత వచనమే గడపటి పరాశరమతమునుకూడ నిర్ణయించుచున్నది.

శ్లో॥ త్రింశద్వర్షోషోడశాబ్దాం భార్యాం విందేతనగ్నికాం॥

అని ఈరెండు వచనములనుబట్టి భారత కారుడగు వేదవ్యాసుల మతమున బాలికకు ౭ సంవత్సరములు నిండకముందు గాని ౧౬ సంవత్సరములు నిండిన తరువాతగాని వివాహము చేయరాదను విశేషాంశము స్పష్టపడుచున్నది. ఇందు ౧౬ ఏండ్లు నిండవచ్చిన కన్యకు ౩౦ ఏండ్లకు మించని వరుడే వరణీయుడుగా జెప్పబడినందునను ఈ శ్లోకముయొక్క యుత్తరార్ధకాము

శ్లో॥ దశవర్షోష్ట వర్షాం వా ధర్మే సీదతిసత్వరః

అని యున్నందునను మఱియొక విశేషముగూడ గానవచ్చుచున్నది. అది యేదియన ౮ ఏండ్ల వయసుగల కన్యను ౧౦ ఏండ్ల వయసుగల బాలుడు పెండ్లాడుటకు నొకయభ్యనుజ్ఞ యీ శ్లోకోత్తరార్థమున నున్నదిగదా. ఇట్టి పూర్వోత్తరములను బాగుగా నాలోచించినచో ౮ ఏండ్లు పూర్తిగానిండిన బాలికను ౧౦ ఏండ్లు పూర్తిగా నిండని బాలునకిచ్చుటయు ౧౬ ఏండ్లు పూర్తిగా నిండిన యువతిని ౩౦ ఏండ్లు దాటిన యువకునకిచ్చుట ధర్మగర్హితమని చెప్పబడినట్లైనది. అనగా కన్యకంటె కనీసము ౨ సంవత్సరములైనను వరుడు పెద్దవాడుగా నుండవలెను. మఱియు కన్యావరులకు ౧౪ ఏండ్లకంటె నధిక వయోభేద మెప్పుడు నుండరాదు. అని దీని తాత్పర్యము.

శ్లో॥ త్రింశద్వర్షో వహేత్కన్యాం హృద్యాం ద్వాదశ వార్షికం
త్ర్యష్టవర్షోష్ట వర్షాం వా ధర్మేసీదతి సత్వరః

అను మనువచనంబొక విధముగా నస్వీకృతమగు చున్నది.

౩౦ ఏండ్లవాడు ౧౨ ఏండ్ల కన్యను ౨౪ ఏండ్లవాడు ౮ ఏండ్లకన్యను పెండ్లాడవచ్చును. అని దీని యభిప్రాయము.

దీనినిబట్టి కన్యావరుల వయోభేదము ౮ ఏండ్లకు తక్కువగాగాని ౧౮ ఏండ్లకు మించిగాని యుండుట ధర్మ విరుద్ధమగుచున్నది. ఇట్లు సంప్రాప్తములైన రెండు పక్షములను మనస్సునందుంచి కొని లోకమునందు దృష్టియుంచి వితర్కింతము.

స్త్రీలకు సాధారణముగా పురుషోప భోగ యోగ్యమగు వయస్సు ప్రథమ రజోదర్శనముతో నారబ్ధమగు చున్నది. సాధారణముగా వారు ౧౨ మొదలు ౧౬ సంవత్సరముల వయస్సు లోపల రజస్వల లగుదురు. ఇక పురుషుని స్త్రీ సంగమార్హత ౨౦వ సంవత్సరము నిండి నప్పటినుండియు నారబ్ధమగు నను టకు శార్ఙ్గధర సంహితలోని.

శ్లో॥ విశేకః షోడశేవర్షే వింశతేశ్చైవ మైథునం

అనుశ్లోకము ప్రమాణమగు చున్నది. ఇందువలన సామాన్యముగా ప్రకృతి సిద్ధమైన భార్యాభర్తల నడుమ వయోభేదము ౮ సంవత్సరములుగా భావింప వలసియే యున్నది. మనుస్మృతి ననుసరించియే వారట్లు "త్ర్యష్టవర్షోష్ట వర్షాం వా" అని చెప్పినది. భారతమున చెప్పబడిన విధులు కేవల వత్సర వివాహ విషయములని చెప్పబడినందున నందలి ముఖ్య హేతుము నట్టుండనిచ్చి చెప్పబడినచో నీక్రింది విధముగా నుండును. (సశేషము)

స్థానిక వృత్తాంతములు

నేరారోపణము

బీబీ అలం పెంట నొక మహమ్మదీయ యుపాధ్యాయుడు చక్ చక్ తోను, గొలుసుతోను, బాదుకొను చు తిరుగుచుండు వెనుబచ్చుచుండ పోలీసువారు ప్రభుత్వగారి ఫర్మానుసారము అరెస్టుజేసిరి. న్యాయస్థానమునందు చర్య జరుపబడును.

ఇంగ్లీషు ప్రొఫెసరు

ఉస్మానియా సర్వకళాశాలయందు ఇసహాక్ సా॥ బి. ఎ. ప్రొఫెసరుగ నియమింపబడినట్లు తెలియుచున్నది

చెఱశాలవీక్షించుట

గత బుధవారమునాడు ఆర్థిక శాఖామంత్రులగు నవాబు హైదరునవాజజంగు బహదూర్, భూమ్యాదాయ శాఖ డైరెక్టరు జనరలు అగు టాస్కరుగారును నగర కేంద్ర చెఱశాలయును, ముద్రాక్షరశాలయును దర్శించిరి

హత్యావిశేషములు

జూలై ౩౨ తేదిన జరిగిన మార్వాడీ హత్యగూర్చి దిగువ సంగతులు తెలియవచ్చినవి ___

ఆనాడు ౧౧౹౦ గంటలకు నజం జమియ్యత్ అరబు తనతోడ నొక బంధువుతోను చార్మినారుకు వచ్చెను పోలీసు ఠాకా సమీపమునయున్న మొదటి సెక్వాలి దుకాణమున చేరెను. ఏసంభాషణ జరుగకయే కత్తితో మోతిలాలు మార్వాడీ కడుపులో పొడిచెను అంతట మార్వాడి మృత్యువు నోటబడెను ఈ భయంకర కృత్యముజూచి ఇతర మార్వాడీలు పరుగెత్తి పోయిరి. ఆకేకల వలన ఎల్లెడల భయభ్రాంతి కలుగుటచే వెంటనె సెక్వాలి దుకాణములన్నియు మూయబడెను. మోతిలాలుయొక్క ఒక నౌకరు యజమానుని రక్షించుట కడ్డముపోగ హంతకుడు అతనిని కూడ గాయపరచెను. వాడు నేలపైపడిపోయెను తుదకు దవాఖానయందు తెల్లవారి మరణించెను. అడ్డుపడుట కెవరు లేనందున హంతకుడు మార్వాడిని రెండవ సారి పొడిచి తన తాపముపశమింప జేసికొనెనట

౫ సంవత్సరముల కఠినశిక్ష

లాయులు రెజిమెంటు సైనికుడగు ప్రైవేటు జోసెఫ్ విలియంవాటర్ అనునతడు ఒక యువతిని పిస్టలుతో గాల్చి గాయపరచి ఆత్మహత్య జేసికొనుటకై ప్రయత్నించి యుండెను కదా! ఈ అభియోగము అడిషనల్ సెషన్సు జడ్జిగారిచే విచారింపబడి యేడుసంవత్సరముల కఠినశిక్ష విధింపబడెను. ఈ తీర్పుపైఅప్పీలుచేయగ రెసిడెంటుగారి అడిషనల్ జడ్జి అయిదు సంవత్సరముల కఠినశిక్ష ఖాయపరచెను.

తహసీల్దారుల మార్పులు

మౌల్వీ అబ్దుల్ రహీమాన్ సా॥ మదద్గారు మహారాష్ట్ర ప్రాంతమునుండి బాగాయత్ తాలూకా తహసీల్దారు పదవిపైనను, సయ్యద్ సిరాజుహసన్ సా॥ బాగాతునుండి కల్వకుర్తికిని, రాయె భవాని ప్రసాదుగారు కల్వకుర్తినుండి షాబాదునకును, గులాంముస్తఫా సా॥ షాబాదునుండి కంటర్కును, సిరాజోద్దీన్ సా॥ కంటర్ నుండి మహారాష్ట్ర ప్రాంతము మదద్గారు పదవిపైనను మార్చబడిరి.

కాలమాన నివేదిక

౯ జూలై కంతమగు వారమున రాష్ట్రమంతటను వర్షము కురిసినది. సగటున ౨. ౧౫ ఇంచులు. జిల్లాల వివరము___

ఔరంగాబాదు	౧. ౩౯
బీడు	౧. ౦౪
పర్భని	౧ ౩౭
నాందేడు	౨ ౭౩
గుల్బర్గా	౨. ౫౧
రాయచూరు	౨ ౮౫
ఉస్మానాబాదు	౧ ౪౦
బీదరు	౧. ౨౨
మెదకు	౧. ౫౦
మహబూబునగరు	౩ ౯౯
నల్లగొండ	౨ ౦
నిజామాబాదు	౨ ౯౬
వరంగల్లు	౧. ౨౯
అదిలాబాదు	౩. ౨౨
కరీంనగరు	౨ ౪౪

పునాస పైరులు విత్తుటముగిసినది వరిపైరు నాటు జరుగుచున్నది నీటి ఇబ్బంది తొలగుచున్నది. కొన్ని ప్రదేశములందింకను మేత కరవు గలదు. నల్లగొండ దప్ప ఇతర తెలంగాణ ప్రాంతములలోను పశువ్యాధి అచటచట గలదు.

ధాన్యపు ధరలు:___గోధుమలు, దొడ్డుబియ్యము, జొన్నలు, జిల్లాలలో రూపాయికి ౩౹౦, ౮, ౭౹౦ సేర్లు అమ్ముచున్నారు. హైద్రాబాదు నగరమునందు దొడ్డుబియ్యము, జొన్నలు ౫, ౯ సేర్లు విక్రయింప బడుచున్నవి జొన్నల హెచ్చుధర సిందునూరునందు రూపాయికి ౫౹౦ సేర్లు గలవు చౌకధర అహమదునూరు, ఉద్గీరునందు రూపాయికి ౧౮ సేర్లుగలవు.

రహస్య మద్య విక్రయము

సర్కిల్ ఇన్స్పెక్టరు ప్రొన్ పుగారు రంజాను దివసములలో దొంగతనముగా మద్యపానము విక్రయించి నందుకు నల్గురిని పట్టుకొనిరి.

దౌర్జన్యము

ఔరంగాబాదునందు కొంతమంది కిరస్తానులు విద్యార్థులు జల్లుమండ ౩౫ తుంటరులు ఏకముగా వచ్చి వీరిని విద్యార్థులు చల్లకుండ నాపివేసిరి ఇరుపక్షులవారికి కొట్లాట జరిగెను. ముగ్గురికి గాయములు తగిలినట్లు తెలియు చున్నది.

అకాల మరణము

సికింద్రాబాదునందొక ముసల్మాను రెండుసంవత్సరములున్నర శిశువు పొరపాటుచే నల్లమందుమ్రింగుటచే చనిపోయెను.

శ్రీభాగవత సప్తాహ మహోత్సవాహ్వానపత్రిక

ప్రభవనామ సం॥ ఆషాఢ బ॥ ౫ సోమవారము మొదలుకొని ఆషాఢ బ॥ ౧౨ సోమవారము వరకు హైద్రాబాదు దబీరుపురపు వైశ్యవీధిలో వే. బ్ర. శ్రీ బొంగులవారి వేంకటరాజయ్య శాస్త్రిగారి యాధిపత్యముక్రింద తాళమృదంగ భజనయుక్తముగా శ్రీభాగవత సప్తాహమహోత్సవము జరుపబడును. తాము బంధుమిత్ర కళత్ర సహితముగా దయచేసి, మహోత్సవము విలకించి, తీర్థప్రసాదములు స్వీకరించి, మమ్మానందింప జేయుటకై ప్రార్థించుచున్నాము.

ఇట్లు
దబీరుపుర సమాజ సభ్యులు.

లఖ్నో పారశాల గ్రాంటు

లఖ్నో నందున్న ,,మదరసె నిజామియా ఫర్గానీ మహల్లా'' గ్రాంటు ఆపివేయ బడియుండెను మరల నిజాం ప్రభువుగారు రెండు సంవత్సరముల కొలము హెచ్చు చేసిరి. ఆపివేసిన నాటనుండి గ్రాంటు ఇవ్వబడును.

సవరణ

బాలభారతీ సమాజము ఆను శీర్షిక క్రిందయు సమాజమువారికి ఆంధ్ర యువజన సంఘమువారిచే స్వర్ణ (?) పతకము మొసగబడినదని ప్రకటింపబడినది. ఇదిపొరపాటు స్వర్ణపతక మొసంగినవారు బాలసరస్వతీ ఆంధ్రభాషానిలయ సభ్యులు! పాఠక మహాశయులు గ్రహింప ప్రార్థితులు

ఇంతియకాక నిలయమువారు షీల్డునొసంగెదమని నాడు ప్రకటించిరి. అది వరంగల్లుకు సమాజమువారికంపునట్లు పంపబడినదని తెలియుచున్నది.

కృతజ్ఞత

మ. రా. చింతలపూడి గోపాలరావు, మాడపాటి తిరుమలరావు గార్లు మాపత్రికకు చందాదారుల గూర్చియున్నారు. వారిభాషాభిమానమున కెంతయో కృతజ్ఞులము. ఇదేరీతి ఇతరమహాశయులు మాపత్రికా వ్యాప్తికితోడ్పడ ప్రార్థితులు.

ఇట్లు
గోలకొండ పత్రిక
వ్యవస్థాపకుడు

స్మారక సభ

తేది ౨౨ జూలై ౧౯౨౮ (పరియుగు౧౫ షహ్రేవరు ౧౩౩౬ ఫ) శుక్రవారము సాయంత్రము ౬ గంటలకు, అఫ్జల్ గంజు మసీదు సమీపమున నున్న బాల సరస్వతి నిలయములో కీ. శే. పువ్వాడ వేంకటప్పయ్య పంతులుగారి అకాలమరణమును గూర్చి, యిక్కడి లోకుల విచారము దెలియుచుచ్చుటకు స్మారక సభ సమావేశమగును.

ఇట్లు
బూర్గుల రామకృష్ణారావు
శ్రీ కృ, దే, ఆంధ్రభాషా నిలయము. కార్యదర్శి
కొండా వేంకట రంగారెడ్డి
వేమన గ్రంథాలయము
కార్యదర్శి.
నాగులపల్లి కోదండరామరావు
బాల సరస్వతీ నిలయము కార్యదర్శి

కావలయును

తెలుగు కంపోజిటరులు కావలయును. పనినిబట్టి వేతన మొసంగబడును. దిగువ విలాసమునకు దరఖాస్తులు పంపవలయును.

మేనేజరు
గోలకొండ పత్రికా కార్యాలయము
హైద్రాబాదు.

గోలకొండ పత్రిక
ప్రభవ నామ సంవత్సర ఆషాఢ బ॥ ౨
శనివారము

ప్రపంచ శాంతి

ప్రపంచ పరిస్థితులిప్పుడెల్ల కల్లోలముగ నున్నవి. శాంతికాములను నూతన మహా సంగ్రామము తటస్థింప జేయునేమోయని భీతి కలిగించుచున్నవి. శాంతి స్థాపనమునకు నానా రాష్ట్ర సభలెన్నియో జరుపబడుచున్నవి. అయినను నానాజాతుల యందైకమత్యము కుదురకున్నది. కొన్ని వత్సరముల నుండి సంగ్రామములకును, శాంతి సంరక్షణమునకును యూరోపుఖండమగ్రస్థానము వహించుచున్నది. ఫ్రాన్సు జర్మనీలమధ్య ద్వేషమింకను రగులుచునే యున్నది. రుష్యా ఇంగ్లండ్ల మధ్యగలిగిన మనస్పర్థల వలన భావిస్థితి యెట్లుండునో చెప్పుటకు వీలుగాకున్నది. ఇటలీ ఫ్రాన్సుల మధ్య ద్వేష భావము జనించుచున్నది. బొల్షివిక్కుల భయము తొలగకున్నది. యూరోపుఖండము నందలి వివిధ రాష్ట్రములవారికింకను సామ్రాజ్యకాంక్ష వదలకున్నది. తత్ప్రయత్నముకై నూతన యంత్రములు రహస్యముగ సమకూర్చుకొనుచున్నవి. ఆసియాఖండము నందలి జాతులు తెల్లవారి ప్రభుత్వమును పారదోలుటకై కృషి సలుపుచున్నవి. కొన్ని కృతకృత్యులయినవి. చీనా దేశాభిమాన ప్రేరితమై స్వదేశమును విదేశీయుల బారినుండి తప్పించుకొనుటకై గట్టి ప్రయత్నములు సలుపుచున్నది. భారతదేశము దాస్యవిముక్తికై వాగ్డంబరము జూపుచున్నది. ఇవియన్నియు ప్రపంచ శాంతికి వ్యధనము కలిగించుచున్నవి.

భావి పరిస్థితులగూర్చి యొక ఫ్రెంచీయుడిట్లు వ్రాయుచున్నాడు:—

యూరోపుఖండము వివిధాభిప్రాయములు, వివిధ విజ్ఞానము, వివిధ మతములు, వివిధ నీతిమార్గములు, ఉద్దేశములచే విభాగింపబడియున్నది. సర్వసమ్మతమగు నుద్దేశ మొకటిలేదు. ఈ విషయము లన్నియు బట్టి జూడ ముందు ఘోరసంగ్రామము జరుగుననుట తథ్యము.

పై వాక్యములవలన యూరోపుఖండ పరిస్థితులు తెల్లమగుచున్నవి. వీరియందు సర్వసమ్మతమగు నుద్దేశము లేదా? సామ్రాజ్యకాంక్ష అన్ని జాతుల వారికిని లేదా? వీరిలో మతము, నీతి, విజ్ఞానము మొదలగు వానిని గూర్చి భేదాభిప్రాయములున్నను, వర్ణభేదము పాటించుట యందును, నల్లజాతులవారికి తాము ట్రస్టీలమని దలంచుట యందును, అందరేకాభిప్రాయులయి యున్నారు. భారతీయుల స్వపరిపాలనా విజ్ఞాపనము, చీనావారి స్వాతంత్ర్య సంరంభము, సైరియా, మెసపొటేమియా వారి జన్మహక్కులగూర్చి పోరాటము, అన్ని జాతులవారు నొకేవిధముగ పరిగణించుచున్నారు. వీరందఱును బలమేహక్కు అని నమ్ముచున్నారు.

పరిస్థితులిట్లుండ వివిధ జాతులు ప్రత్యేకముగ సభలు జరిపి తమ కనుకూలమగు ఒడంబడికలు జేసికొనుచున్నవి. నానారాష్ట్ర సంఘమందు వలన ప్రాముఖ్యము గోలుపోవుచున్నది. ఈ సంఘము పెద్దజాతుల వారికి రుచించుట లేదు. అందుచే కామన్సు సభయందు ఆర్థరుహెండర్సన్ గారీ సంఘమును శాంతిరక్షణమున కుపయోగించు కొనవలయునని కోరుచున్నారు.

కొన్ని దినములనుండి అమెరికా వారి కోరికపైన జెనీవాయందు ప్రభుత్వత్రయ సమావేశము నౌకాదళ నిర్ణయము గూర్చి జరుగుచున్నది. కాని ఇంతవఱకేకాభిప్రాయమున కురాకున్నవి. అమెరికా క్రూయిజరుల సంఖ్య తగ్గించ సమ్మతించినను, నావల పరిమాణము ఫిరంగుల వెడల్పును, తగ్గించుటకు నిరాకరించుచున్నది. బ్రిటను తన నావికదళమునునే మాత్రము తగ్గించుటకు వీలులేదని వాకొనుచున్నది. ఈరీతి యేనిర్ణయము జరుగక సమావేశ మాగిపోయినది.

పరిస్థితులీరీతి యుండ ప్రపంచ శాంతి సమకూరుటెట్లు? దీనికొకటే యుపాయము గలదు. అన్నిజాతుల హృదయములు మారవలయును. వివిధ జాతులు ప్రత్యేకముగ జేసికొను యొడంబడికలు మానుకొనవలయును. అన్నిటికిని నానారాష్ట్ర సంఘమే మధ్యవర్తిగనుండి పరిష్కరించవలయును. ఈ సంఘమునందన్ని జాతులకు తావుకలిగించి సమానత్వమొసంగవలయును. ఏదేశమయిననూ సంఘమువారి తీర్పుకులోబడి యుండవలయును. అప్పుడే నానారాష్ట్ర సమితి యుద్దేశము ఫలించును. అప్పుడే ప్రపంచకళ్యాణము సమకూరును. నూతన యుపద్రవములకే కాని, బలమగు జాతులు బలహీనమగు జాతుల నడంచుటకే కాని, ఆర్థిక సంపదయందు వెనుకబడి యున్న దేశముల కొల్లగొట్టుటకే కాని, మాండేటరీ పద్ధతులకే కాని, సమయము చిక్కనేరదు. అన్ని జాతులును స్వాతంత్ర్యము పొంది ప్రకాశించును. పరాధీనత నశించిపోవును. స్వాతంత్ర్యశకము ప్రారంభమగును.

ప్రపంచము నందిట్టి మార్పు కలిగించుటకే దేశమునకయినను సాధ్యపడదు. దీనికై భారతదేశమే పూనుకొనవలసి యున్నది. బుద్ధ భగవానుడు, మహావీరుడు, మొదలగు శాంతి కాములగన్న భరతవర్షమిపుడు తాగోల్పోయిన ఆధ్యాత్మిక సంపదనంతను సంపాదించి ప్రపంచమునకు సందేశ మొసగవలసి యున్నది. ఇట్టి యుత్కృష్టోద్దేశము నెరవేర్చుటకు గాంధీ మహాత్ముడు, రవీంద్ర చంద్రుడు, పాటుబడుచున్నారు. వీరి సందేశముల నాదరించి నానాజాతులు బాగుపడు నెన్నడో? ఈ అల్లకల్లోలములు రూపుమాసిపోవు నెన్నడో?

దేవీపండుగ

ఈ నెల యందియు పశుబలులచే దేవీపండుగ హైదరాబాదు, సికింద్రాబాదులందు జరుపబడును. హిందూసంఘమునందలి కొన్ని వర్ణములవారీ దురాచార పిశాచమునకు బానిసలై పవిత్ర దేవాలయములపవిత్రపరచుటయే గాక యెన్నియో మూగజంతువుల హింసించి పాపము మూటగట్టుకొనుచున్నారు. ఇట్టి పశుబలులకెట్టి శాస్త్రాధారములు గానరావు. ప్రజలయందుగల మూఢాచారమే దీనికి కారణము. సికింద్రాబాదుయందు రేపు మహంకాళి యుత్సవము జరుగును. చుట్టుప్రక్కల వారుకూడ గుమికూడుదురు. ఈసంవత్సరము దయార్ద్ర హృదయులగు మన రైల్వే కంపెనీవారు ప్రత్యేక బండ్లు వేయగలరట. ఇపుడు దురాచారములకే సహాయమెక్కువ లభించుచున్నది కదా!

ఈ పశుబలులు నాపి, సాత్వికపూజ ప్రచారము చేయుటకింతవఱకు హైదరాబాదు జీవరక్షా జ్ఞానప్రచారక మండలి వారు కృషిసలిపి కొంతవఱకు జయము నొందిరి. ప్రస్తుతము దక్కన్ మానవ సేవాసమితి వారు పూనుకొనుచుండుట ప్రశంసనీయము. సాత్విక పూజ ఆచారము నందుంచుటకు వారెంతయో కృషిసలుపుచున్నారు. నాగరికత కాలమున అనాగరికత సూచకమగు పశుబలులు ప్రజలు మానుకొనుటుత్తమము. పరమేశ్వరుడు దేశీయులకు భూతదయ ప్రసాదించుగాత!

వివిధ విషయములు

మహాత్ముని పర్యటనము

గాంధీ మహాత్ముడు జూలై ౧౫వ తేదినుండి మైసూరునందు పర్యటనము ప్రారంభించెను. నెల దినములు మైసూరులో దిరిగి అటుపిమ్మట తమిళనాడు సంచారము చేయును. మహాత్మునికి పూర్వపు దారుఢ్యము లేదు. అందుచేత మునుపటివలె కార్యక్రమము కొనసాగింప జాలడు.

పచ్చయప్ప కళాశాల

ఈ కళాశాలయందు పంచముల చేర్చుకొనకూడదని కళాశాల ట్రస్టీలు తీర్మానించిరి.

కే. శే. గంగారాంగారు

వీరు పంజాబు నివాసులు సంఘ సంస్కార ప్రియులు. వీరు దాన ధర్మముల కెంతయో ధనము నిచ్చియుండిరి. వీరు రాయలు వ్యవసాయ కమిషనుకు సభ్యులుగా నియమింపబడి యుండిరి. వీరు ఇంగ్లండునందు కీర్తి శేషులయిరని తెలుపుటకు చింతిల్లుచున్నాము.

చీనా పరిస్థితులు

భారత సైన్యములు హాంగుకాంగు నుండి కొన్ని బయలు దేరినవి మిగతవి త్వరలోనె బయలుదేరును. జపాను, బ్రిటిష్ బహిష్కారము ఈనెల ౧౫వ తేదిని ప్రారంభించెను అటు పిమ్మట బ్రిటిష్ జనాదరణుల దిగుమతి హాంకాంగు రాష్ట్రమునకు రానీయక జేసెను.

ఘోరమగు తుపాను

జర్మని యందు సాక్సని ప్రాంతమున తుపానువీచుటచె ౧౫౦ గురు చనిపోయిరి. ఇది వెనుక వచ్చినది చాల మందికి దెబ్బలు తగిలినవట.

మొహర్రం పండుగ

ఈపండుగ భారత దేశమంతటను శాంతముగనే గడచినదని చెప్పవచ్చును. అక్కడక్కడ స్వల్పముగు అల్లరులు జరిగినవి మండుగులు అరెస్టు చేయబడిరి ముల్తానునందు కొట్లాట జరిగి ముగ్గురు మహమ్మదీయులు మరణించిరి.

రంగీలా రసూలు తీర్పు

ఈ అభియోగమునందు న్యాయమూర్తి దిలీపసింగుగారు మహమ్మదీయులకు శిక్ష విధించిరి. కాని కోపాగ్రహము జెందిన మహమ్మదీయులు న్యాయమూర్తిని పదవినుండి తొలగింప వలయునని తీర్మానించిరి. అందుకై తీవ్రాందోళనము జరుగుచున్నది. మహమ్మదలీగారీ విషయమై ఖండించుచు తమ పత్రికయందు ఇది సిగ్గులేని దురుద్దేశముగ జేయుచున్న కార్యమనియు, మూడు జాతుల న్యాయమూర్తులు కూర్చొని చేసిన రంగీలా రసూల్ గూర్చిన తీర్పుపై న్యాయమూర్తులందరిని తొలగింపవలసి వచ్చియుండునని యుద్ఘాటించిరి.

బెంగుళూరు ఖద్దరు ప్రదర్శనము

నూలు వడకు పోటీ పరీక్షలు జరిగినవి జయము పొందిన వారికి సామర్థ్యము ననుసరించి స్వర్ణ, రజత పతకములు బహుమానముగ నివ్వబడినవి రాట్నములును, మంచి ఖద్దరు వస్త్రములను బహుమతులివ్వబడినవి. మహాత్ముడు ప్రదర్శనమును ముగించుచు భారత దేశనాగరికత గ్రామములందే యున్నదనియు, మన దేశమున యేడులక్షల గ్రామము లున్నవనియు, ప్రజలు తమ ప్రాచీనాచారములు ప్రాణతుల్యముగ జూచెదరనియు, గ్రామము లందలి ప్రాచీన నాగరికత చెక్కు చెదరకుండ నుండవలయునని కోరిన యడల పాశ్చాత్య నాగరికత యందలి మంచి విషయములు గైకొన వలెననియు, అందరికిని కృతజ్ఞతా వందనము లర్పించుచు ఉపసంహారోపన్యాసము ముగించిరి.

కబీరు నాటకము

బెంగుళూరునందు ఖాదీ నిధి కొరకు ,,దీనబంధు కబీరు'' నాటకము హిందీ భాషలో ప్రదర్శింప బడెను. ప్రజలు ప్రదర్శనమునకు బాగుగనె వచ్చిరి. మహాత్ముడుకూడ వీక్షించి నటుల ప్రశంసించెను. నటులలో ముఖ్యులు టి. రాఘవాచార్యులుగారును, వారి సతియును నుండిరి. (ఆంధ్ర)

భూరివిరాళము

గుజరాతురాష్ట్రీయ సంఘమువారు చీనాకు భారత వైద్య సహాయకదళము పంపుటకు గాను ఏబదివేల రూపాయిల నొసగుటకు తీర్మానించి యున్నారు.

కర్ణాటక హిందీ మహాసభ

బెంగుళూరు నందీనెల ౧౫వ తేదిని మహాత్ముని అధ్యక్షత క్రింద సభజరిగినది. మైసూరునందు హిందీభాష నిర్బంధము చేయుటకు తీర్మానింప బడినది. పరీక్షలయందు కృతార్థులయిన వారికి బహుమతులొసంగబడెను. హిందీ భాషను ఏకభాషగ జేయవలయుననియు, కనుక ప్రతి భారతీయ స్త్రీ, పురుషుడును హిందీభాష నేర్వవలయునని మహాత్ముడు వాక్రుచ్చెను.

బర్మాశాసన సభ్యులు

ప్రజాపక్ష నాయకులగు యూపూగాయను వారిఅను ఎనుబదు శాసన సభనుండి లేచి పోయిరి. దీని కారణము ప్రభుత్వ పక్షసభ్యులు ప్రజల కోర్కెలను విఫలపరచుటకై యున్నది. సభ్యులకొక తీసి వేయవలయునని ప్రజలు కోరుచున్నారు. కాని ప్రభుత్వము వారు దీనివ్యాప్తిని నిర్బంధింప జేయుచున్నారు.

ఉత్తమనాయకుడు బర్మా ఎన్నటికిని హిందూదేశమును వీడిపోజాలదని ప్రకటించిరి.

సంయుక్త నియోజక వర్గములు

జమయితుల్ ఉలెమా సభవారు బొంబాయి నగరమున సభజరిపి సంయుక్త నియోజక వర్గములు మహమ్మదీయాభివృద్ధికి భంగకరమనియు, వాని వలన హిందూ మహమ్మదీయ వివాదములు హెచ్చుననియు తీర్మానించిరి.

వర్ణభేదము

ఈభేదము బ్రిటిష్ సామ్రాజ్య భాగములనుండి ఇంగ్లండుకు వ్యాపించినది. ఇటీవల ఎడింబరో నగరమున జరిగిన విషయము పత్రికా పాఠకులకు విదితమే. ఇప్పుడు లీడ్సుపట్టణమున సహాయ క్షయ చికిత్సాధ్యోగిగనున్న డాక్టరు ఫర్నాండజు అను భారతీయుని కార్పొరేషను సభ్యులు రంగు భేదము ననుసరించి పదభ్రష్టుని జేసినట్లు తెలియుచున్నది.

వీర మరణము

ఒ హిగ్గిన్సుగారు హత్యాముఖమున బడుటకు పూర్వమిట్లు నుడివిరి ,,నేనన్నియు క్షమించు చున్నాను. నేను శత్రువులపైన శాంతము వహించి పోవుచున్నాను. నేను దేశమునకై ప్రాణము విడుచుచున్నాను. నేను వీర స్వర్గము నొందెదను.''

నాభా మహారాజు

బొంబాయి నగరమున సిక్కులు త్రిగుణసింగు గారి అధ్యక్షత క్రింద ,,నాభా దినము''ను జరిపిరి. బ్రిటిషు ప్రభుత్వమువారు నాభా రాజుగారికి అన్యాయ మొనర్చిరనియు, వారి ప్రాణము అపత్యము ప్రియమునయున్నదనియు సర్దారు ప్రేమసింగుగారు నుడివిరి. వారికి ఇంగ్లండు పోవుటకు అనుమతి యివ్వలేదనియు వారి వేతనము సరిగను నిచ్చుటలేదనియు చెప్పిరి. సభ్యులెల్లరును నీక గ్రీవముగా పూర్వపు రాజుగారిని సింహాసన మెక్కించుటకు కృషి సలుపవలయునని తీర్మానించిరి.

రాయల్ కమిషను

ఈ కమిషను నియామకమును గూర్చి ఇండియా ఆఫీసు నందెట్టి ఆలోచనలేకాని నిర్ణయమేకాని కాలేదని తెలిపినట్లు మాంచెస్టర్ గార్డియను పత్రిక వ్రాయుచున్నది. నేను మాత్రమునకే మురిసి ఇంగ్లండు నుండి పంపించిన విషయముల పరిశీలన నిచ్చుటకై భారతీయులకు అనుమతి మాత్రము కోరదగును.

ప్రస్తుత విద్యా విధానము

ఖద్దరు, జాతీయ విద్య, అన్ని సంఘముల ఐక్యము, ఈమూడు జాతీయాభివృద్ధికి మూలస్తంభములని భాగల్పూరులోని జాతీయ పాఠశాల సాంవత్సరికోత్సవ సందర్భమున అధ్యక్షులుగనుండిన శివప్రసాదుగారు నుడివిరి. ప్రస్తుత భారత దేశ విద్యావిధానమును ఖండించిరి ,,ఇప్పుడు గరపు విద్య అన్యదేశ పాలకుల దాస్యము చేయుటకే కాని, మనదేశము నుద్ధరించుటకు గాదు, తనకు తాను సహాయము చేయునట్టియును తానే యాకార్యము చేయవలయునని గుర్తెరుగునట్లు చేయునదే జాతీయవిద్య'' అని శివప్రసాదు సూచించిరి.

జెరోసిలం నందు భూకంపము

భూకంపము వలన నిచట ౩౦౦ మంది మరణించిరి. ఎన్నియో గృహములు నాశనమయినవి. హోటలు కూలిపోవుటచే ముగ్గురు భారత స్త్రీ యాత్రికులు మరణించిరి.

పరమేశ్వరునే ధ్యానించుము

జూలై ౧౨ వ తేది బెంగుళూరు నందలి విద్యార్థులు మహాత్మునికి రూకల సంచి సమర్పించిరి. వారు సన్యసించుము బ్రహ్మచర్య లాభములును, ప్రాచీన విద్యార్థుల ఆదర్శములును, సూచించి బ్రహ్మచర్య వ్రతమనుష్ఠించిన మాతృ దేశముయొక్క సుపుత్రులని చెప్పదగుననియు, దాస్య విముక్తి కలుగుననియు, ఉద్బోధించిరి. మహాత్ముడు విద్యార్థుల కాముని నాదర్శముగ నుంచుకొన వలయుననియు, ప్రతి విద్యార్థి కనీసము అరగంట రాటము పై నూలు తీయవలయుననియు, ప్రతి నిత్యము భగవత్ ధ్యానముకై అరగంట నిర్ణయించి ఏకాంతమున పరమేశ్వరుని గూర్చి చింతించుచుండవలయుననియు, దీనివలన వారి సంకల్పము నెరవేరుననియు, హితవు గఱపెరి. ఎల్లపుడు మాతృదేశము గూర్చి చింతించుచుండ వలయుననియు, దీనుల కతోడ్పడుచుండ వలయుననియు, చెప్పుచు ఉపన్యాసము ముగించిరి.

పట్టుకోటాలి సత్యాగ్రహము

ఈ యుద్యమము జరుగబట్టి ౩౧౪ దినములయ్యెను. ఇంతవఱకు హిందువులు తమ మత హక్కులకొఱకు పోరాడుచునే యున్నారు. అరెస్టులు యథాప్రకారము జరుగుచున్నవి. సత్యాగ్రహుల కేసులు విచారింపబడుచున్నవి. ఇద్దరికి రూ౫౦ జుర్మానా, జుర్మానా బాకీలు చెల్లించనిచో నాలుగు నెలల కఠిన శిక్ష విధింపబడెను. కార్యదర్శి ధనము కొఱకును, వాలంటీరుల కొరకును, విజ్ఞప్తి చేయుచున్నాడు.

రవీంద్ర కవీంద్రుని ప్రయాణము

వీరు తమ పార్టీతో ఈనెల ౧౨వ తేది చెన్నపురికి బయలు దేరిరి, హౌరా స్టేషనునందు వారి మిత్రులు వీడ్కొలుపుచు సాగనంపిరి

శాస్త్రీగారి ఆరోగ్యము

గౌరవనీయులగు శ్రీనివాస శాస్త్రి గారి దేహ మస్వస్థగా నున్నదని తెలిసి భారతీయులు విచారించుచుండిరి. ప్రిటోరియా పట్టణమునుండి మద్రాసు కంపెనీ కేబిలు వలన వారారోగ్యముగ నున్నారనియు, విచారపడ నవసరము లేదనియు తెలియుచున్నది

రాజ ప్రతినిధి సంచారము

రాజ ప్రతినిధిగారు మూడు వారములు సంచారము చేయుదురు. జూలై ౨౧ వ తేది సిమ్లా నగరము నుండి బయలుదేరి బొంబాయి నగరమునకు ౨౩ వ తేది చేరుదురు. ఆనాటి సాయంత్రమే అచ్చటనుండి బయలుదేరి ౨౫ వ తేది బెంగుళూరు చేరుదురు. బెంగుళూరు నందు సన్మాన పత్రములు గైకొని, ఆసుపత్రులు, బంగారు గనులు, గోశాల, మొదలగునవి దర్శించెదరు. వెంటనే మైసూరు పోయెదరు. మైసూరునుండి ఆగస్టు ౧ వ తేదికి బయలుదేరి ఊటకమండలమునకు చేరి అచ్చట ౭ వ తేది వరకుందురు. కోయంబుత్తూరు, విజయనగరము సందర్శించి ఆగస్టు ౧౪ వ తేది సిమ్లాకు వచ్చెదరు

విదేశములలో కాంగ్రెసు ప్రచారము

ఇటీవల ఇంగ్లండునకు వెడలి వచ్చిన సి. ఎస్. రంగయ్యరు గారు జాతీయోద్యమ ప్రచారము విదేశముల యందనవసరమనియు, బ్రిటిషు ప్రజలు దీనిని లెక్క సేయరనియు, వారికి తమ పర్యటనము కావలసి యున్నదనియు, భారత దేశ విముక్తి కొఱకు స్వదేశమునందే యెక్కువ పని చేయవలసి యున్నదనియు నూహించిరి.

బెంగాలు నేషనల్ బ్యాంకు

ఈ బ్యాంకు నిటీవల పడిపోయి యుండెను. ఇపుడు దీనిని పునరుద్ధరించుటకు గట్టి ప్రయత్నములు జరుగుచున్నవి.

మాలవ్యాగారి వీడ్కోలు

ఈ నెల ౯ వ తేది పండిత మదన మోహన మాలవ్యాగారికి బెంగుళూరు కాంగ్రెసు సంఘమువారు వీడ్కోలు పత్రము సమర్పించిరి. వారు దానికి జవాబు చెప్పుచు ౪౦ సంవత్సరముల కాంగ్రెసు చరిత్ర వివరించిరి. మనలో దేశాభిమానము తక్కువగ నుండుట వలననే పరాధీనత కలిగినదనియు, బ్రిటిష్ వారు మన దేశమున విద్యాశాలలు స్థాపించుట వలన ప్రాచీనుల ఘనత మనము గ్రహింప గలిగితిమనియు, వారు మనల సమముగ జూచుట లేదనియు, సంపూర్ణ స్వపరిపాలనము లభించువఱకు మనము ప్రయత్నించుచునే యుండ వలయుననియు మనకు కావలసినది త్యాగము దేశాభిమానమొక్కటియే యనియు, వాక్రుచ్చిరి.

మద్రాసు కాంగ్రెసు అధ్యక్షుడు

గుజరాతు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘము వారును, తమిళనాడు కాంగ్రెసు సంఘము వారును, రాబోవు అఖిల భారత జాతీయ మహాసభకు డాక్టరు అన్సారి సాహెబు పేరు సూచించిరి.

సింధువిభజనము

సింధు రాష్ట్రమును బొంబాయినుండి విడదీయుటకు హిందువులకు సమ్మతి లేదని తీర్మానించిరి.

శ్రీమతి సరోజనీ దేవి!

తాను జన్మవల్ల బ్రాహ్మణ స్త్రీ అనియు వివాహము వలన బ్రాహ్మణేతర సంఘమునకు చేరితిననియు సంపూర్ణ జాతీయవాదిననియు, అందువలన కోయంబత్తూరు సభా ప్రతినిధులభినందించుచున్నాననియు, ఇతర బ్రాహ్మణేతరులు వీరి మార్గమవలంబించిన జాతీయాభివృద్ధి కలుగుననియు, న్యూ ఇండియా ప్రతినిధితో నుడివిరి.

టాగూరుగారు

రవీంద్ర కవీంద్రుడు జావా, మలయాద్వీపములు యాత్ర సలుపుటకు గాను ఈనెల ౧౪ వ తేది మద్రాసుకు చేరిరి.

గ్రామసమాచారములు

గోదావరీ వాచనాలయము

కార్యనిర్వాహక సభ్యుల తీర్మానానుసారము ఈ నెల ౨ వ తేది గోదావరి వాచనాలయ కార్యదర్శిత్వమును శ్రీ చిట్టా రాజయ్యగారు స్వాధీన పఱచియున్నారు. శ్రీ చింతభట్ల సీతారాంగారు గ్రంథభాండాగారకులుగ పనిచేయుచున్నారు. గ్రంథ సంఖ్య (౫౯౭). ప్రస్తుతము నిలువయున్న ధనము ౭-౨ రూపాయిలు ౧. తెనుగు, ౨ సిలగిరి, ౩ ఆంధ్ర పత్రిక, ౪. సుజాత, ౫ మున్సిరెడక్యూట్, ౬. ఇండియన్ డెలిమెయిల్, ౭. వైష్ణవ పత్రిక, ౮. గోల్కొండ, ౯. మహారాష్ట్ర పత్రికలు తెప్పించబడుచున్నవి. నిత్యకృత్యములు సరిగా నెరవేరుచున్నవి.

ఇట్లు
చి. రాజయ్య
కార్యదర్శి.

మంకోల

(ఒక విలేఖరి)

వర్షములు

దైవకృపచే యీ సంవత్సరము ఫలితము చక్కగా యున్నది. వర్షములు చాలపడి యున్నవి. తటాకము పూర్ణముగా నిండినది. పది పదిహేను సంవత్సరములనుండి సేద్యముకాని భూములు యీ సంవత్సరము సేద్యము ఆవుచున్నవి.

అకాల మరణము

మా గ్రామమున గత వారమునాడు ఒక గొల్ల బాలుడు చెట్టు ఎక్కుచుండగా సర్పముకరచి చనిపోయెను.

జమాబంది

మాజిల్లా జమాబందీ యింకా కాలేదు. సరఫరాసు మూలాన కమకు ఆలస్యమయినదని అనుకొనుచున్నారు


పుస్తక పరీక్షణ

పిక్టోరియల్ హైద్రాబాదు

౧౦ ౧౦ ప్రకాశకులు:—చంద్రకాంత ప్రెస్. గౌలిగూడ, హైద్రాబాదు దక్కన్.

చంద్రకాంత ప్రెస్సు అధికారులగు శ్రీయుత కృష్ణస్వామి ముదిరాజుగారు తామిదివఱకే పత్రికాముఖమున నేమి యితర విధముల నేమి యితరులకు తెలియజేసికొని యుండిన „పిక్టోరియల్ హైద్రాబాదు" అను పేరనొక చిత్రిత చారిత్రిక గ్రంథముయొక్క నమూనా మా కార్యాలయమును చేరినది. ఇందు శ్రీ శ్రీ నిజాము ప్రభువుల యొక్కయు శ్రీ మహారాజా కృష్ణ ప్రసాదు బహద్దరు గారియొక్కయు రాజా ప్రతాప గిర్జి గారి యొక్కయు ఇంకను కొందఱి పటము లున్నవి. ఈ పటములు అట్టపేపరుపై సుందరముగా ముద్రింపబడియున్నవి. వీరి చరిత్రముయొక్క నమూనా కాగితములు చూచిన నీ గ్రంథము చాల పనికియయుగా నుండ గలదని విశ్వాసము కలుగుచున్నది. ఈ చారిత్రిక కార్యమును నిదివఱలో „హైద్రాబాదు యియర్" అను సాంవత్సరిక పత్రికను గడు దక్షతతో నడుపుచుండిన శ్రీ డి జగన్నాథ రావుగారు నడుపుచున్నారు

ఇట్టి గ్రంథములు మనలో నరుదు. హైద్రాబాదు సంబంధమైన యిట్టి విధానములో క్లాడ్ కాంబెల్ అను విదేశీయునిచే „గ్లిమ్సెస్ ఆఫ్ ది నిజామ్సు డొమినియన్సు" అను పేరనొక పెద్ద గ్రంథము అమెరికాలో ముద్రింపబడియుండెను. మఱియు నేటికది పురాతనమై పోయినది (Out of date) కావున నిటిటి యీ గ్రంథము జనులకు జాల యుపకారకారి కాగలదు



ప్లేటు ఫోటు క్యామెరా

సచిత్ర ఛాయా కర్షణము నూతనముగా అంగ్లేయులచే కనిపెట్టబడినది. అన్నిటిలోకెల్ల ఉత్తమమైనది. ఉత్తమమైన పల్లటి లోటుపైన గలదు. మెనిస్కస్ లెన్సుగలదు. $3\frac{1}{2} \times 2\frac{1}{2}$ అంగుళముగల అందమైన ఫోటో తీయునట్టి గ్యారంటీ యివ్వబడును. సులభకార్యము అంతయు ఎల్లప్పుడు చేసుకొనవచ్చును. ఫోటోతీయు చేయు పద్ధతి, ఇతర విషయములుపయోగించుటకు తక్షణము వాడుకొనుటకు అన్నియు సిద్ధముగనే యుండును సైజు $4\frac{1}{2}$ అంగుళముల పొడుగు. అసలు ధర రూ 7—0—0 తగ్గింపు ధర రూ 4—12—0 ఈ క్యామెరా వలన నెలకు రు 200—0—0 సంపాదించవచ్చును

దిగువ విలాసమునకు వ్రాయుడు

శ్రీధనం అండు కో

సౌకారు పేట, మద్రాసు.

మక్తల

(స్వకీయ విలేఖరి)

కాలస్థితి

వర్షాకాలమునుండు సంశయ మేమాత్రము లేకుండ, దినముదప్పకుండ. కొన్ని వర్ష బిందువులు బడిపోవుచుండును ఇదివఱకెక్కడ చెరువు కుంటలలో నీరు రాలేదు. ప్రస్తుతము బాగుగా వృద్ధిబొందుచున్నవి

పీరీల పండుగ

మొహఱ్ఱము, పండుగ గాక శ్రాద్ధదినము లైనను, విద్యాగంధములేని మూర్ఖులకు పండుగకంటె నెక్కుడు యుత్సాహము సురాపానము కలుగిచేయుచుండ, ఎసరులాడుట, నృత్యములాడుట, యివి జూచుటకు జనసమ్మర్దము గూడుట, యథాప్రకారము జరిగినది రంగులుతెని పులివేషములు, తదితర వేషములు తమతమ కృత్యముల నలిపి, తమ యనాగరకతను పెద్దమనుషులచే మెప్పింపజేసినవి

ప్రాథమిక పరీక్షా ఫలితములు

స్థానిక మాధ్యమిక పాఠశాలనుండి ౧౨ గురు పరీక్షార్థము బంపబడి యుండిరి. ౭ గురు ప్తరులైరి ఇం చుమించు వీరందఱును ౧ తత్సరములలో పరీక్షనుండి పడిపోయిన వారే. ఐనను మొత్తముమీద ఫలితము బాగే యనవచ్చును

మహాదేవపురము

వైద్యశాల

ఇచట వైద్యశాలలో మందులన్నియు చేరినవి. ప్రతి దినము సగటున ౧౫ గురు రోగులు వచ్చుచున్నారు మేము పత్రికాద్వారా పెట్టుకున్న మొఱ అధికారుల సాక్షాత్కరింప జేసినదని సంతసించుచు కృతజ్ఞతను వెల్లడించుచున్నాము.

పీర్ల పండుగ

ఇచట పీరీలపండుగలో వారి మతములో జరుగవలసిన సభలు జరిగినవి. ప్రతిదినము మహమ్మదీయులందఱు కలసి తమ పండుగను గూర్చి ధ్యానము సభలు జరిపిరి నిశ్శబ్దముగా పండుగ వెళ్లినది

గోదావరి వరద

గోదావరి రెండు గట్టులకొత్తాకి నిండుగా ప్రవహించుచున్నది. నావలుగల రేవులలో ఓడలు నడచుచున్నవి.

పోస్టాఫీసు

ఈ గ్రామములో పోస్టాఫీసు స్థాపింపబడి నాలుగు మాసముల గడచియుండెను కాని అది కలదని పోస్టువారికి కాన్వర్షనుగా దిక్కు యున్నారో లేని స్థితిలోనున్నది. స్థానిక గ్రామస్థులు మాత్రము గౌరవమే తార్కాణము. స్థాపించిన వారిని కోరసాగిరి మటుమనవిజేసి కాన దయచేసి వాగ్రామస్థులనిచ్చి పరిశీలనము చేసి వందనాల సరిగా నిర్ణయించగలరని హెచ్చరించుచున్నాము. (స్వకీయ విలేఖరి)

మిత్రస్మృతి

(శ్రీ వేము... [illegible] సింహాద్రి రావు గారు)

సీ॥ [illegible] కాలములం [illegible] శక్తి [illegible]
[illegible] జేయుచు [illegible] వహించు
[illegible] కార్యము [illegible]
[illegible] జేయుచు [illegible] వహించు
అన్న [illegible] ప్ర[illegible] వేళ
[illegible] వహించు
[illegible] సత్కార్య [illegible]
[illegible]
[illegible] మన్నన్న [illegible]
[illegible]
[illegible] జాలిమాలి.

॥ [illegible] ప్రకటము [illegible]
[illegible] తో [illegible]
[illegible]
చెప్పు [illegible]
[illegible]
ప్రకటించి [illegible] ప్రజము [illegible]
ప్రజ [illegible] వాటించ [illegible]
తన [illegible] తో [illegible]
అట్టి [illegible] మన్నన్న సుతుని

నేఁడు కప్పయ్యనా [illegible] విడచితివంచు
కాలమేకీలు [illegible]
యేమైన గన్నట్టి ఓ [illegible]

సీ॥ కృషి ప్రచారిణీ సేవ [illegible]
మన సెట్టు పోయెనో మాన్య చరిత
గ్రంథమాలల సంకల్ప [illegible]
మన సెట్టు పోయెనో మాన్య చరిత
దేశహితైక [illegible] బోయ
మన సెట్టు పోయెనో మాన్యచరిత
తెలుగు [illegible] వివాదములతో
మన సెట్టు పోయెనో మాన్యచరిత
కాలమాసన్నమై [illegible]
మన్యు [illegible] మార్గములను
[illegible]
నేఁడు కప్పయ్య [illegible]

సీ॥ బంధు వాత్సల్యంబ ప్రకటించి [illegible]
[illegible]
చేయూత కార్యముల్ చేసి [illegible]
ముద్రణాలయ [illegible]
సజ్జన సహవాస సత్కీర్తి [illegible]
[illegible]
పర సాహిత్యములోన [illegible]
[illegible]

అన్ని కార్యంబులను మున్నె [illegible]
[illegible]
[illegible] మాన్యచరిత
నేఁడు కప్పయ్య [illegible]

హైదరాబాదు బజారు ధరలు.

కోడారపు లక్ష్మీనారాయణ [illegible] గారు.
వర్తకులు [illegible] హైదరాబాదు.

ధరలన్నియు హాలీసిక్కా
పల్లా — ౧౨౦ ఎడ్ల [illegible]
సేరు — ౮౦ తులములు

(ఆషాఢ బ॥ ౧)	ధరలు.
పెద్దకందిపప్పు	రు॥ ౯౮ ౦ ౦
చిన్నకందిపప్పు కొత్తవి	౨౯ ౮ ౦
సానకర్రంబియ్యము	౨౫—౨౬ వరకు
కొంకినోడబియ్యము	౨౮—౨౯ ,,
[illegible] దిన్నవి	౨ ౦ ౦
జీలకర్ర బియ్యము	౨౭—౨౮ వరకు
గద్వాలబియ్యము	౨౩—౨౪ ,,
పినోడిబియ్యము	౪౦—౫౦ ,,
అరుకోటుబియ్యము	౨౭—౨౮ ,,
రామసాగరాలు పాతవి	౨౬ ,,
సన్నమిరిచి	౭౦ ౧ ౦
పెసరపప్పు	౧౭ ౧౨ ౦
మినుములు	౧౬ ౪ ౦
శనగలు కొత్తవి పరదేశి	౧౮—౮, ౧౯ ౧౦ ౦
ఉలవలు	౧౫ ౧౨ ౦
యరగ్రిగోధుమలు కొత్తవి దేశి	౨౫ ౪ ౧
శరబతిగోధుమలు	౨౩—౮, ౨౪ ౦ ౦
బన్సీగోధుమలు	౩౦ ౦ ౦
మక్కగోధుమలు	౨౩ ౦ ౦
జలాలియగోధుమలు	౨౬ ౦ ౦
పచ్చజొన్నలు	౧౩ ౦ ౦
ఉల్లిగడ్డ	౭—౭, ౯ వరకు
నువ్వులు తెల్లవి	౩౮ ౦ ౦
పెసలునల్లవి	౨౧ ౮ ౦
గడ్డినువ్వులు	౨౯ ౦ ౦
తెల్లవులువలు	౦ ౦ ౦
నల్లవులువలు	౧౪ ౦ ౦
పసుపు	౨౨—౨౪ ,,
బెల్లము కొత్తవి	౨౮ ౦ ౦
కందులు కొత్తవి	౨౨—౨౩ ,,
అలుసందలు	౨౪ ౦ ౦
చింతపండు కొత్తవి	౧౯ ౧ ౦
కుసుములు	౧౯ ౮ ౦
మెంతులు శేరు ౧౬	౩ ౮ ౦
ఆముదం శేరు ౧౨	౫ ౮ ౦
ధనియాలు శేరు ౧౬	౧౦ ౦ ౦
మంచినూనె శేరు ౧౨	౩—౧౨, ౮ ౪
ఎల్లిగడ్డ శేరు ౧౨	౪ ౪ ౦
నెయ్యి నెం ౧. శేరు ౪౦	౬౪ ౦ ౦
నెయ్యి నెం ౨ శేరు ౪౦	౪౫ ౦ ౬
అల్లం శేరు ౧౨	౪ ౦ ౦
వెండి తులం ౧౦౦	౭౦ ౦ ౦
బంగారం తులం ౧కి	౨౫—౮, ౨౬—౪, ౨౬ ౮ ౦
సావరిను కంపెని	౧౩ ౯ ౬
నోట్లు	౧౭ [illegible] ౦
హుండి	౧౭ [illegible] ౦

క్యాష్ కంబూలియ్యతులు

౧

మావద్ద నూతన విధముగ [illegible] పెద్ద కొలతలతో [illegible] కబూలియ్యతులు [illegible] నవి మావద్ద ప్రతి [illegible] చీటి పంపబడును.

గోలకొండ ముద్రాక్షరశాల,

త్రూపుబజారు,

హైదరాబాదు (దక్కన్.)

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక

కార్యస్థానము హైదరాబాదు, దక్కను.

సంవత్సరము చందా రు. ౨

అర్ధసంవత్సరము ,, ,, ౧-౨-౦

విడి పత్రిక ౦-

STAMP.

Printed and Published by S. Prtahapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.